వ్యాకరణ గేయాలు



-: రచయిత :-

"వేదశ్రీ" గంగాధరభట్ల వెంకటేశ్వర శర్మ

MA(Tel), MA(Sanskrit),MA(Astrology)
PGDCA, D.F.Tech.,

-: ప్రచురణ :-

శ్రీ మల్లినాథసూరి కళాస్రవంతి లలిత కళాపీఠం

మెతుకు సీమ – తెలంగాణా రాష్ట్రం

వ్యాకరణ గేయాలు

(4వ, తరగతి నుండి డిగ్రీ విద్యార్థుల వరకు)



రచయిత

"వేదశ్రీ"

గంగాధరభట్ల వేంకటేశ్వర శర్మ

:E - ప్రచురణ :

శ్రీ మల్లినాథసూరి కళాప్రవంతి లలిత కళాపీఠం

మెతుకు సీమ

వ్యాకరణ గేయాలు

రచయితః

"వేదశ్రీ" గంగాధరభట్ల వేంకటేశ్వర శర్మ

E-mail: sharmagbv@gmail.com
cell : 94408 24792, 90007 92465

ప్రథమ ముద్రణ ః 2010

కాపీలు ః 1000

మూల్యము ః 50/=

ప్రతులు దొరుకు చోటు ః


G.B.VENKATESHWARA SHARMA
H.NO. 1-10-71/14/28/1
Venkat Rao Nagar Colony
MEDAK - 502110 (TS)

DTP,Cover page Design& E-Book Printing:

Sri ChaitanyaSravanthi Graphics

Medak- 9440824792, Hyderabad-9000792465

అంకితం



తల్లి దండ్రి మించి దైవంబు లేడండ్రు
తల్లి దండ్రి లేని తనయుడేద?
రామకృష్ణ శాస్త్రి రాజిల నాతండ్రి
పుణ్యమూర్తి అన్నపూర్ణ తల్లి !

జ్ఞానాన్ని పంచి జ్ఞానిగా మార్చిన నాతండ్రి

శ్రీ కీ॥శే॥ గంగాధరభట్ల రామకృష్ణ శాస్త్రి

మమతానురాగాలు పంచిన నాతల్లి

శ్రీమతి కీ॥శే॥ అన్నపూర్ణాంబకు

ఈ చిరు పొత్తాన్ని అంకితమిస్తున్నాను.



ఇట్లు

మీ వేదశ్రీ వేంకటేశ్వర శర్మ



నా కవన భారతి

ఉ ॥ నాకవనంబు పాఠకులు నాక వనంబును సొచ్చు రీతిగా
నే కవనంబు సెప్పితిని నేక వనంబున గూరుచుండియున్
నీ కవనంబు శారదయు నీమము దప్పక నాదు నాల్కపై
నాకనాంజలిన్ గవిసె నారసనాగ్ర నివాస వాసినీ
స్వీకరణంబు సేయగను శ్రీకరరూపిణి వందనంబులన్ ॥

– గంగాధరభట్ల వేంకటేశ్వర శర్మ

నా కవనపు మాట



రచయిత

"వేదశ్రీ" వేంకటేశ్వర శర్మ

"వ్యాక్రియంతే శబ్దాః అనేన ఇతి వ్యాకరణం" అని వ్యాకరణ శబ్దానికి వ్యుత్పత్తి. ఏ శాస్త్రము చేత పదాలు ప్రకృతి , ప్రత్యయ విభాగ పూర్వకంగా నిరూపించబడతాయో ఆ శాస్త్రాన్ని వ్యాకరణం అంటారని పెద్దలు వచించారు.

" శిక్షా వ్యాకరణం ఛందః నిరుక్తం జ్యోతిషం తథా ।
కల్పశ్చేతి షడంగాని వేదస్యాహుర్మనీషిణః ॥"

వేదాంగాలు శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అని ఆరు వేదాంగాలు చెప్పబడ్డాయి. ఐతే ఇందులో వ్యాకరణం ఛందస్సు , అలంకారాలు గేయ రూపంలో అందించడానికి చిన్నగా ప్రయత్నించాను. సంస్కృత వ్యాకరణంతోపాటు బాలవ్యాకరణంలోని అంశాలు చేర్చి గేయ రూపంలో అందిస్తున్నాను. 2010లో అచ్చువేయించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రతి ప్రాథమికోతన్నత, మరియు ఉన్నత పాఠశాలల తెలుగు పండితులకు, ప్రధాన ఉపాధ్యాయులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. దీనికి శ్రీశివనంది నారాయణగారు ప్రచురణకు సహకరించారు.

అటు ఉపాధ్యాయులు ఇటు విద్యార్థులు వ్యాకరణమంటేనే "Dry Subject" గా భావిస్తుంటారు. కావున దీనిని పాటల రూపంలో చెప్తే ఎలావుంటుందని నేను Service లో ఉండగా ప్రయోగం చేసి విజయం సాధించాను. అందుకే అందరికీ అందించాలని అచ్చువేయించాను. అపుడు శ్రీ శివనంది నారాయణగారు ప్రచురించగా శ్రీ బి.మోహనరెడ్డి యం.యల్.సి.గారు, శ్రీమైనంపల్లి హన్మంతరావు యం.యల్.ఏ. గారు, శ్రీ దేవజ్ఞశర్మగారు, శ్రీ పడాల రాములు ఉపన్యాసకులు డైట్ మెదక్ గారు, అప్పటి జిల్లావిద్యాధికారి శ్రీ గోపాలరెడ్డిగారు, ఉప విద్యాధికారి శ్రీ రమేశ్ బాబు గారు అభినందిస్తూ వారి అభిప్రాయాలు కూడా రాయడం జరిగింది. వారికి మరొక్కసారి అభివాదములు తెలుపుకుంటున్నాను. కొందరు ఉపాధ్యాయులు పుస్తకం కావాలని చరవాణి చేస్తుంటారు. ఇలా E-Book గా చేసి అందిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచించి ఇలా E-Book గా అందజేస్తున్నాను. ఇందులోని దోసగులు ఎవ్వన్నా ఎత్తి చూపితే తప్పని సరిగా సరిచేసుకుంటాను. అంతే కాక దీనిని CD లుగా చేయాలన్న నా సంకల్పం నెఱవేరలేదు. ఎవరైనా ముందుకొచ్చి Audio గా చేస్తామంటే వారు నాకు తెలియ జేస్తే నా అనుమతి ఇస్తాను.

మీ
వ్యాకరణ గేయ రచయిత
విద్వన్మణి
గంగాధర భట్ల వేంకటేశ్వర శర్మ
విశ్రాంత తెలుగు
ఉపాధ్యాయులు

ఇం.నం.1-10-71/14/28/1
వేంకటరావు నగర్ కాలనీ
మెదక్ - 502 110 (తె.రా)
చరవాణి: 9440824792,
9000792465

అక్షరాలు-భాషా భాగాలు

తెలుగు భాషకక్షరాలు యేభదియారూ

అచ్చులూ హల్లులూ ఉభయాక్షరాలు కలిపి ॥తెలుగు॥

1)అ నుండీ ఔ వరకూ అచ్చులు పదహారూ

క నుండీ ఱ(రౌతి) వరకు హల్లులు ముప్పయేడూ

సున్నా అరసున్న విసర్గాక్షరాలు మూడూ-2

ఎన్నిభాషలున్నా మన తెలుగుభాష మిన్నా ॥తెలు॥

2)తెలుగు భాషకున్నవంట భాగాలైదూ

తెలియజెప్పి వివరించీ ముందుకు సాగూ

కొన్ని నామవాచకాలు కొన్ని సర్వనామాలు-2

విశేషణం అవ్యయం క్రియలు రెండు రకాలూ॥తెలు॥

3)ఊర్ల పేర్లు మనిషి పేర్లు తెలుపు నామవాచకం

పేర్ల బదులు వాడబడిన అదియె సర్వనామం

రంగు రూపు రుచి భేదం తెలుపునది విశేషణం-2

లింగ వచన విభక్తులూ లేని వవ్యయాలూ ॥తెలు॥

4)సమాపకం అసమాపక క్రియలు రెండు విధాలూ

పూర్తిపనిని తెలిపినచో సమాపక క్రియలూ

పూర్తి పనిని తెలుపకున్న అసమాపక క్రియలు-2

స్ఫూర్తి తెలుగు వ్యాకరణం తెలుసుకోండి బాలలూ॥తెలు॥

వాక్య నిర్మాణం

వాక్యాంగములూ మూడూ అవికర్తా కర్మా క్రియలూ

వరుసగ పదములు పేర్చినచో

అది వాక్యముగా నగు బాలలూ॥వా॥

1)సమాపక క్రియ పదమేస్తే సంపూర్ణ వాక్యమంటారూ

అసమాపక క్రియ చేరిస్తే

అసంపూర్ణమౌ వాక్యమూ ॥ వాక్యాంగ॥

2) కర్తని యనగా చేయునదీ చేయువాడు అని అర్థమూ

కర్మన అనుభవమందునదీ

క్రియ అనగా పని తెలుపునది॥వాక్యా॥

3) ఒక్కటి కన్న అసమాపకక్రియ

ఎక్కువ వచ్చిన క్రియ చివరన్

సమాపకక్రియ పదమును వేసిన

సంశ్లిష్టవాక్య మనవచ్చున్॥వా॥

4) కానీ లేదా మరియను పదముల

రెండు వాక్యముల మధ్యను చేర్చిన

సంయుక్తంబను వాక్యమనందురు

లాక్షణికులు మరి వ్యాకరణం ॥ వాక్యాం॥

5) అవాంతరంబగు మరియొక వాక్యము

గలదని లక్షణపండితులు

ప్రసంగవశమున మరియొక వాక్యము

వచ్చునదే అవాంతర వాక్యము ॥ వాక్యాం ॥

భాష-రకములు

వ్యాకరణ విశేషాలు తెలుసుకొందమా
సుకరముగా భాష మనము నేర్చుకొందమా ॥ వ్యాకర॥

1) దేశ్యమనగ దేశ వ్యవహార భాషరా
గ్రామ్యమనగ వ్యాకరణ విరుద్ధ భాషరా
గ్రాంధికమన తత్సమ పదముల కలయికరా
వ్యావహారికమన మన పుస్తక పరిభాషరా ॥వ్యాకర॥

2) ప్రకృతి పదము సంస్కృత పదముల బుట్టెనురా
వికృతి పదము ప్రాకృత పదముల జనించెరా
స్తంభమన్న ప్రకృతి పదము కంబమన్న వికృతి పదము
ప్రకృతి గాని వికృతి గాని భాషలోన ఒదుగు పదము॥వ్యాక॥

కాలములు- పరుష సరళములు

క,చ,ట,త,పలు పరుషములూ
గ,జ,డ,ద,బలు సరళములూ
మిగిలిన హల్లులు అన్నీ స్థిరములు
అనునాసికములు ॥ కచట ॥

1) తన గురించి చెప్పుకుంటె ఉత్తమ పురుషౌనులే
ఎదుటి వారి గూర్చి తెలుప మధ్యమ పరుషౌనులే
మూడవ వ్యక్తిని తెలుపగ ప్రథమా పురుషౌనులే
పురుష పదము తెలిసి వాక్య ప్రయోగమ్ము చేయవలే॥కచట॥

2) భాషాభేదాల వలన ముప్విధాల సమాసాలు
సంస్కృత ఆచ్ఛిక మిశ్రమ భేద రూప నామాలు
సంస్కృత పదముల కలయిక సాంస్కృతిక సమాసము
ఆచ్ఛికమన అచ్చ తెనుగు మిశ్రమమన రెండూ ॥కచట॥

3) కాలములూ మూడూ ప్రత్యేక కాలమొకటిలే
భూతకాలమన్నదీ జరిగినదీ తెలుపులే
భవిష్యత్తు జరుగునదీ వర్తమానం జర్గుచున్నదీ
తద్ధర్మ కాలమందు క్రియాపదము మార్పులేదు ॥కచట॥

ఛందస్సు-పద్య లక్షణాలు

ఛందస్సంటే గణశాస్త్రం– ఛందస్సంటే లయసూత్రం
గురులఘువులతో గణములు మారీ
యతి ప్రాసలూ మాత్రలు కలిగిన ॥ ఛందస్సం ॥

1) ' భరనభభరవ ' ఉత్పలమాలా పదియవ అక్షర యతిగాదా
' నజభజజజర ' చంపకమాలా పదకొండవదే యతి లేదా
' మసజసతతగ ' శార్దూలమ్మది పదమూడవదే యతి నమ్మ
' సభరనమయవ ' మత్తేభమ్మది పదునాల్గవదే యతి సుమ్ము ॥ఛందస్సం ॥

2) వరుసగ ఆరూ 'ఇంద్రగణములు'
తదుపరి రెండు ' సూర్యగణములు'
ఒక్కొక పాదము రెండు భాగములు
ఒక్కటి మూడూ ఇరు యతులు॥ ఛందస్సం ॥

4) ప్రాసనియమమే సీసంలో లేదు
ప్రాసయతిని వాడగవచ్చు
సీసము చివరన ఆటవెలదియో
తేటగీతియో వ్రాయొచ్చు ॥ ఛందస్సం ॥

5) ఒకటీ మూడులో ముగ్గురు సూర్యులు
ఇద్దరింద్రులూ ప్రాసయె లేదూ
రెండూ నాల్గుల ఐద్గురు సూర్యులు
ఒకటి మూడూ యతి ఆటవెలది ॥ ఛందస్సం॥

6) నాల్గు పాదముల సూర్యుడొక్కడూ
ఇద్దరింద్రులూ ఇద్దరు సూర్యులు
ప్రాసయు లేదు గని ప్రాసయతి వాడూ
తేటగీతి యతి ఒక్కటి మూడూ॥ ఛందస్సం॥

7) కందము ' గాభజసానలమూ '
గణముల నెవ్వియొ వేయుము
ఒక్కటి మూడూ మూడు గణములూ
రెండూ నాలుగు ఐదు గణములూ॥ ఛందస్సం॥

8) ఆరోది తప్పక నల, జలములుగా
ఏడోది జగణము వెయ్యొద్దుగా
రెండూ నాలుగు పాదములందున
చివరిది గురువు ప్రాసగలదన ॥ ఛందస్సం॥

సంధులు- సూత్రాలు

సంధంటే తెలుసుకో పొందుగ అది నేర్చుకో

పూర్వ పదము పర పదముల మధ్య జరుగు కార్యమూ ॥సంధంటే॥

1) సంస్కృత సంధులు కొన్నీ తెలుగు సంధులింకొన్ని

సంస్కృత పదముల కలయిక సంస్కృత సంధీ

తెలుగూ పదముల కలయిక తెలుగు సంధీ

రెంటిని కలుపుతు చేసిన దుష్కార్య సంధీ ॥సంధం॥

2) ' అ,ఇ,ఉ,ఋూ లకు సవర్ణాచ్చులే పరమవ

వాని వాని అచ్చులలో దీర్ఘమ్మేకాదేశము

దేవా ప్లస్ ఆలయము దేవాలయమౌతుందీ

ఇది సవర్ణదీర్ఘ సంధికుదాహరణమ్మూ ॥సంధం॥

3) అకారమ్మునకు గానీ 'ఇ,ఉ,ఋూ' లూ పరమైనచొ

'ఏ,ఓ,అర్' లను గుణములు ఏకాదేశమ్మగునూ

నర ప్లస్ ఇంద్రుడు గూడా నరేంద్రుడు కాడా

ఇది గుణసంధికి ఉదాహరించు ఉదాహరణా॥సంధం॥

4) 'ఇ,ఉ,ఋ, ' ,లకు అసవర్ణాచ్చులు పరమవ

'య,వ,ర,ల' లను యణ్ణులూ ఆదేశమ్మగ వచ్చును

ప్రతి అంతము ప్రత్యంతము, ప్రతి అక్షము ప్రత్యక్షము

ఇది యణాదేశ సంధి కుదాహరణ రూపము॥సంధం॥

5) 'అ' కారమ్మునకు 'ఏఐ' పరమైనా 'ఐ'కారము

'అ' కారమ్మునకు 'ఓఔ' పరమైనా 'ఐ' కారము

ఏక ఏక ఏకైక, వన ఓషధి వనౌషధి

ఇదివృద్ధిసంధియనగ ఉదాహరణ నీయుమూ॥సంధం॥

6) సంధిరాని చోట పరము అచ్చునకు యడాగమము
ప్రతి అంతము ప్రత్యంతము యణాదేశ ఉదాహరణ
యణాదేశం సంస్కృతము యడాగమం తెలుగునందు
వచ్చు సంధులని గ్రహించు వ్యాకరణం బహు పసందు॥సంధం॥
7) అకారమునకచ్చు పరము అకారసంధీ
మేన ప్లస్ అల్లుడు మేనల్లుడు అత్వసంధి
ఇకారమునకచ్చుపరము ఇకార సంధి
హరికి ఇచ్చె హరికిచ్చె, హరికి యిచ్చె ఇత్వసంధి॥సంధం॥
8) ఉకారమునకచ్చుపరము ఉకార సంధీ
రాముడు అతడు అనగా రాముడతడు ఉత్వ సంధి
అకారము బహుళము అనగ ఎన్నొ విధాలు
ఉఇ కారం వైకల్పికం అంటె రావొచ్చు రాకపోవచ్చు॥సంధం॥
9) ప్రథమ మీది పరుషములకు 'గసడదవ' లగూ
సాంస్కృతికము తెలుగుపైన 'గసడదవ' లు రావూ
వాడు కొట్టె వాడుగొట్టె ఇది పద్యము ఇదిపద్యము
మొదటిది ప్రథమా విభక్తి ఆపై సాంస్కృతికము॥సంధం॥

కర్మధారయ సమాసం

కర్మ ధారయం - కర్మధారయం- కర్మధారయం
విశేషణంబుల ఉపమానంబుల భేద భావనం ॥ కర్మ ॥
ఉత్తర పూర్వపదములతో చేయుసమాసం
' ఐన ' పదము సమసించగా కర్మధారయం ॥ కర్మ ॥
1) విశేషణం పూర్వపదముగా వి.పూ.ప.క.ధా. సమాసం
మధురమైన గీతీ మధుర గీతిగా మార్చు సమాసం
విశేషణం ఉత్తర పదముగ విశేషణోత్తర కర్మధారయం
ఉత్తముడైన పురుషుడు పురుషోత్తమునిగ జేద్దాం ॥ కర్మ ॥
2) విశేషణం ఉభయపదములుగ విశేషణోభయ కర్మధారయం
పూర్వోత్తరములు రెండు పదములు విశేషణాల సముదాయం
మృదువు- మధురము మృదుమధురముగా చేయండీ
ధీరుడు దాత్తుడు ధీరోదాత్తుడు కనరండీ- కనరండీ ॥ కర్మ ॥

3) ఉపమానం పూర్వ పదముగా ఉపమాన పూర్వ కర్మధారయం
సుధవలె మధురము సుధామధురమువలె అన్నచొ ఉపమానం
ఉపమానం ఉత్తరపదముగ ఉపమానోత్తర కర్మధారయం
పద్మమువంటి పాదములు పాదపద్మములు చేసేద్దాం ॥ కర్మ ॥

4) సంభావన పూర్వ పదములతో సంభావన పూర్వ కర్మధారయం
పూర్వ పదము సంజ్ఞ నామవాచకం ఉత్తరము జాతి నామవాచకం
కలిపిచేసినచొ అదియే సంభావనపూర్వ (పద) కర్మధారయం
మధుర అనే నగరము మధురానగరం సవరిద్దాం ॥ కర్మ ॥

రూపకం-ద్విగు-బహువ్రీహి-ద్వంద్వ

సమాస భేదములెన్నో వాటి నామములు ఎన్నో
వాటిని గూర్చి తెలుసుకుందమా అందలి నియమం నేర్చుకుందమా॥సమాస॥

1) ఉపమానమ్మున కుపమేయమ్మున కభేదమే తెలిపినచో
అది రూపకమను సమాసమ్ముగా తెలుసుకొనుములే విద్యార్థీ!
సంసార సాగరం అనుపదమూ రూపకసమాసమేకాదా
సంసారమనెడి సాగరమంటూ విగ్రహవాక్యం కనరాదా ॥ సమాస॥

2) కర్మధారయము నందున పూర్వము సంఖ్యా వాచకమైనచో
అది ద్విగు సమాసమను పేర్గాంచెను గొప్పగ పండిత లోకంలో
మూడు జగములు ముజ్జగములుగా మూడు లోకములు ముల్లోకములుగ
అవ్యయమే పూర్వపదముగా గలదే అవ్యయి భావ సమాసం॥సమాస॥

3) అన్య పదార్థ ప్రధానమైనది బహువ్రీహి సమాసమూ
చివరగ కలదీ, కలవాడన్నచొ బహువ్రీహి అనుసమాసము
ముక్కంటి యనే పద విగ్రహము మూడు కన్నులు కలవాడు
చంద్రముఖీయన చంద్రునివంటీ ముఖము కలదనీ విగ్రహము॥సమాస॥

4) ఉబయ పదార్థ ప్రధానమైనది ద్వంద్వ సమాసం కనరండీ
రెండు పదములకు యెక్కువ యున్నచొ బహుపద ద్వంద్వం వినరండీ
రాముడు లక్ష్మణుడు రామలక్ష్మణులు అన్నది ద్వంద్వ ఉదాహరణం
సీతా రామ లక్ష్మణ భరతులు బహుపద ద్వంద్వ ఉదాహరణం॥సమాస॥

శబ్దాలంకారములు

కావ్యానికి అందం పద సౌరభమూ
కావ్యప్రతిభ వెలిగించే అలంకారమూ
శబ్దాలంకారములూ అర్థాలంకారములూ
మిశ్రమాలంకారములూ అని మూడు విధములూ ॥ కావ్యా ॥

1) శబ్దాదులచే చెప్పిన శబ్దాలంకారములు
శబ్దభేదములచేతను ఆరు విధములు
ఛేక, వృత్తి, లాటానుప్రాసాలంకారములు
యమక, ముక్త పదగ్రస్త, అంత్యాను ప్రాసములు ॥ కావ్యా ॥

2) హల్లుల జంట వ్యవధిలేక నానా పర్యాయములు
వచ్చిన అది ఇష్టపడగ ‘ ఛేకాను ప్రాసమూ ’
హరిన్హరిని హరున్హరిని కనన్హరిని చెప్పగా
హరి హరియను హల్లులజంట వీడిపోక ఉండగా ॥ కావ్యా ॥

3) ఒకటి రెండు మూడు గాని అక్షరములు వెంట వెంట
వచ్చినచో నది యనదగు వృత్యానుప్రాసమూ
అడిగెదనని కడువడిజను అడిగిన తన మగడు నుడువ
ఇందు డకారమ్ము వ్యవధి లేకుండగ వచ్చినదే ॥ కావ్యా ॥

4) ఒకే పదము అర్థములో భేదము వినిపించక
తాత్పర్య భేదముగా చెప్ప లాట అనుప్రాసము
కమలాక్షుని అర్చించు కరములు కరములు కాగా
కరములు చేతులెగానీ అట్టి చేతులె చేతులట ॥ కావ్యా ॥

5) అర్థ భేదముల పదములు ఆవృత్తిని జెందుట
యమకాలంకారమనుచు పండితులు వచించుట
శారద చంద్రికల్ గన విశారదమై వెలుగొందగ
ఇందు విశారద శారద అర్థ భేదమే కాగా ॥ కావ్యా ॥

6) విడిచిన పదమును గ్రహించి మరల మరల ప్రయోగించ
ముక్తపద గ్రస్తమనెడి శబ్దాలంకారమిదే
మదనా మదనాగ తురగ మణిమయ సదనా సదనా
మయగజరదనా రదనాగేంద్ర సాంద్ర రసనరసింహా ॥ కావ్యా ॥

7) పదాంతములు గానీ మరి వాక్యాంతము గానీ
ఒకే విధపు అక్షరములు కూర్చిన నంత్య ప్రాసము
రణమున గెలువగలేమా రణమున నిలువర రామా
చివర ఇందున్నది మా అక్షరమే అంత్యముగా ॥ కావ్యా ॥

అర్థాలంకారములు

శరీరానికందం ఆ మణిహారాలూ

కావ్యానికి అందం అర్థాలంకారాలూ

అర్థభేద భావనతో డెబ్బైరెండు విధాలూ

అద్దానిని వేసుకుంటె కావ్యపు సౌందర్యాలూ ॥ శరీరా ॥

1) ఉపమానం ఉపమేయం సాదృశ్యం వాచకం

ఒకదానితొ ఒకటి పోల్చ ఉపమానాలంకారం

ఆమె ముఖము చంద్రునివలె నున్నదనీ పోల్చి చెప్ప

వలె, వోలె, వంటివన్ని ఉపమాన వాచకాలు ॥ శరీరా ॥

2) ఉపమేయమ్మందున ఉపమానము నారోపించి

అభేదమ్ము చెప్పినచో రూపకా లంకారమూ

నాకరమనె ఖడ్గముతో నీ శిరః కూశ్మాండము

నరికివైతునన్న ఇందు అనే పదము రూపకము ॥ శరీరా ॥

3) ఊహించి తెలుపుటయే ఉత్ప్రేక్షాలంకారము

ఉన్నదాని కన్న వేరు భిన్నముగా ఊహించుము

వచ్చుచున్న యేనుగు నల్లని కొండయొ అన్నట్లు

ఇందు కొండ నూహించుట ఉత్ప్రేక్షాలంకారము ॥ శరీరా ॥

4) గోరంతలు దానిని కొండంతలు చేసిచెప్ప

అతిశయోక్తి అని అందురు ఎక్కువ చేసీ చెప్ప

ఆ నగరము మేడలన్ని ఆకాశమునంటుచుండె

అనుదానిలొ మేడలేడ ఆకాశము జాడలేడ ॥ శరీరా ॥

5) ఉన్నది ఉన్నట్లు చెప్ప స్వభావోక్త్యలంకారము

ఉదాహరణ సహితముగా చెప్పుట దృష్టాంతము

సామాన్యం విశేషంతొ విశేషం సామాన్యంతో

సమర్థింపబడినచో అర్థాంతరన్యాసమూ ॥ శరీరా ॥

6) అనేకార్థ పదములనూ వాక్యములందున కూర్చిన

శ్లేషాలంకారమనుచు వ్యంగ్యప్రయోగంబిడుదురు

మా రాజు కువలయానంద కరుడు రాజనగా

ప్రభువు, శశి , కువలయమన భూమి కలువ అర్థముగా ॥ శరీరా॥

లింగములు-వచనములు-విభక్తులు

మూడు లింగములు రెండు వచనములు

స్త్రీ పుం నపుంసకంబులూ – ఏక బహు వచనంబులూ ॥

ఏడు విభక్తులు సంబోధనతో ఎనిమిది ప్రత్యయములూ

కడు తీయని భాషర బాలలూ – కడుతీయని భాషర బాలలూ ॥ మూడు ॥

1) డు,ము,ఉ,లు ప్రథమం – నిన్, నున్, లన్, కూర్చి , గురించి, ద్వితీయం –

చేతన్, చేన్, తోడన్, తోన్, తృతీయ – కొరకున్, కై నాల్గు ॥ మూడు ॥

2) వలనన్, కంటెన్, పట్టి, పంచమీ – కి, కు, యొక్క, లోన్, లోపల షష్ఠీ –

అందున, సప్తమి – ఓ, ఓయి, ఓరీ, ఓసీ సంబోధన ప్రథమం॥ మూడు ॥

3) ఏకవచనమున 'లు' చేరిస్తే బహువచనమ్మే అవుతుందీ

నగరము ఏక వచనముగా నగరమ్ములు బహు వచనముగా ॥మూడు॥

4) రాముడు, కృష్ణుడు పురుషోత్తముడు, రాఘవ పుంలింగంబులురా

సీత, రుక్మిణి స్త్రీ లింగములు, ఇతరములైనవి నపుంసకంబులు॥మూడు॥

గురు-లఘు నిర్ణయము

లఘువంటే ఒక్కమాత్ర గురువంటే మాత్రద్వయం

లఘువు, గురువు నిర్ణయించి గణముల నేర్పర్చడం

హ్రస్వాక్షరములు అన్నియు ఒక్కమాత్ర లఘువులై

ఏడు సందర్భమ్ములందు నిర్ణయించ గురువులై ॥ లఘు ॥

1) దీర్ఘాక్షరములు అనగా దీర్ఘాచ్చులు కూడిన హల్లులు

బిందుయుతాక్షరములనగ సున్నతో కూడిన వర్ణము

విసర్గయుత అక్షరములు విసర్గతో కూడినవిగ

పొల్లుయుతాక్షరములనగ అచ్చులేని హల్లులవి ॥ లఘు ॥

2) ద్విత్వాక్షరమునకు ముందు వున్న అక్షరంబునకు

సంయుక్తాక్షరము ముందు వున్న అక్షరంబునకు

దీర్ఘాచ్చులు దీర్ఘముతో కూడివున్న హల్లులకు

ఏవిధంబుగానైనా గురువనియే వేయవలెను ॥ లఘు ॥

ద్వ్యక్షర-త్ర్యక్షర- చతురక్షర గణములు

గురువు లఘువు లన్ని గలిపి ఒక్కొక గణమును జేయ

రెండు మూడు నాలుగుల అక్షర గణములు రాయ

ఇందులోన సూర్యేంద్ర చంద్రగణములే లేవా

ఇంపుగ సరిజూసి వేసి పద్యమ్ములు రాయరావ ॥ గురువు ॥

1) గల, నగణము సూర్య గణము నల,నగ, సల, భ,ర,త, లింద్ర

నగగ, నహ, సలా, భల, భగ, మలఘు, సవ, సహ, తల,రల

నవ, నలల, రగురు, తగ, లు పధ్నాలుగు శశి గణాలు

రెండు సూర్య గణములుగా , ఆరు ఇంద్ర గణములుగా ॥గురువు॥

2) రెండక్షరముల గణములు గగము, లలము,గలము, లగము

ఇవి నాలుగు గణములుండ గగమన ' గా ', లలమన ' లా '

త్ర్యక్షర గణములు ఎనిమిది య,మా, తా, రా, జ, భా, న, స

చతురక్షర గణములనగ త్ర్యక్షరముల గురు, లఘువులు ॥ గురువు॥

3) 'య'గణానికి ఆది లఘువు 'భ' గణానికి ఆది గురువు

'ర' గణానికి మధ్య లఘువు 'జ' గణానికి మధ్య గురువు

'త' గణానికి అంత్య లఘువు 'స' గణానికి అంత్య గురువు

'న' గణానికి లఘువులన్ని 'మ' గణానికి మూడ్గురువులు॥గురువు ॥

4) 'గల'మనగా గురువు, లఘువు దీనినె ' హ 'గణము అందురు

'లగ'మనగా లఘువు, గురువు దీనినె ' వ 'గణము అందురు

ఇవ్విధముగ గురు లఘువుల గణ ప్రస్తారము చేసి

ఛందస్సున వేసి పద్య రచనంబును చేయవలయు ॥ గురువు ॥

త్రిక- అనునాసిక- పుంప్వాదేశములు

పదములు రెంటిని కలుపనిచో అది
పలుకుట ఎంతో కష్టమూ
పదాంత్యమ్ములో పదారంభముల
అచ్చు,లనొక్కటి జేయుదమూ ॥ పదము ॥

1) సంస్కృత భాషలొ క చ ట త పలకూ
‘ న,మ ’ అనే అనునాసికలూ
పరముగ వచ్చిన వర్గపంచమము
ఆదేశమ్ముతొ అనునాసికమూ ॥ పదము ॥

2) వాక్ ప్లస్ మయమూ వాఙ్మయ మయ్యెను
జగత్ మయముతో జగన్మయమయ్యెను
రాట్ ప్లస్ మయమూ రాణ్మయమయ్యెను
అప్ ప్లస్ మయమూ అమ్మయమయ్యెను ॥ పదము ॥

3) కర్మధారయము మువర్ణంబునకు
పు, ంపువులాదేశంబులగూ
సరసము మాట సరసపుమాట
సరసంపు మాట సరసమ్పుమాట ॥ పదము ॥

4) ఆ, ఈ, ఏలు త్రికము లనందురు
త్రికముమీది అసంయుక్త హల్లునకు
ద్విత్వము బహుళము అచ్చికదీర్ఘము
హ్రస్వముగా నది మార్చుకొందమూ ॥ పదము ॥

5) ఆ ప్లస్ కన్యయె ఆక్కన్యగా
ఆక్కన్యయె మారె అక్కన్యగా
మారుట చూచిన మనకు తెలలియునూ
త్రిక సంధికి నిది ఉదహరించుమూ ॥ పదము ॥

సరళాదేశ-ద్విరుక్తటకార-ప్రాతాది-ఆమ్రేడిత సంధులు

సరళాదేశం ద్విరుక్త టకార ఆమ్రేడిత ప్రాతాదులూ
టుగాగమంబును సంధుల తెలిసియు
పదముల నుపయోగించుటలూ॥ సరళా ॥

1) 'న' కారమనగా ద్రుతమని యందురు
ద్రుతాంతపదము ద్రుత ప్రకృతికము
వీని మీది పరుషాక్షరములకు
సరళములగునని సూత్రమ్ము ॥ సరళా ॥

2) వచ్చిన సరళము ముందు ద్రుతమ్ము బిందువును సంశ్లేషలగూ
పూచెను కలువలు పూచెను గలువలు
పూచెంగలువలు పూచెన్గలువలు
పూచె గలువలని బహురూపములు ॥ సరళా ॥

3) కుఱు, చిఱు, కడు, నిడు శబ్దంబులలో
ఱ, డ లకు అచ్చు పరముగ నున్నచొ
ద్విరుక్తమైన 'ట్ట'కారమొచ్చును
చిఱు ఎలుకా చిట్టెలుకై పోవును ॥ సరళా ॥

4) ఆమ్రేడితమూ పరమైనప్పుడు
కడాది పదముల తొలి యచ్చుకూ
అదంతమైన ' ట్ట ' కారమొచ్చి
కడ కడ కట్టకడ ఐపోతుంది ॥ సరళా ॥

5) సమాసంబుల ప్రాతాదుల తొలి
యచ్చు మీది వర్ణ లోప బహుళము
ప్రాతయిలు ప్రాయిలు ప్రాతయిల్లు
లేతదూడ లేదూడ లేతదూడ ॥ సరళా ॥

6) అచ్చునకామ్రేడితం పరమైనచో
సంధి తరచుగా అవుతుందీ
ఆహా ఆహా ఆహాహా యను
ఔరా ఔరా ఔరౌరా యను ॥ సరళా ॥



గిడుగు రామ్మూర్తి విశిష్ట పురస్కార సన్మానము



తెలుగు మహాసభలలో కలక్టర్ గారిచే సన్మానము



ఉద్యోగ విరమణ సన్మాన పత్రం

దివి: 30వ ఏప్రిల్, 2019 (మంగళవారము)

పండిత వంశాన జన్మించి, తెలుగు పండితుడిగా వికసించిన మాన్యశ్రీ గంగాధర భట్ల వేంకటేశ్వర శర్మ గారికి

ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ అక్షర సుమాంజలులు

బ్రాహ్మణోత్తముడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, స్నేహశీలి, మృదుభాషి, చిద్విలాసి, వక్తగా, తెలుగు భాషా ప్రయోక్తగా, సంస్కృత, తెలుగు మరియు జ్యోతిష్య శాస్త్రాలలో, పురాణ ప్రవచనాలలో ప్రావీణ్యుడివి డి.టి.పి (కంప్యూటర్) లో దిట్టవి

జననం: 09వ ఏప్రిల్,1961 - జన్మస్థలం: చందాయిపేట

కీ.శే. విద్వాన్ గంగాధర భట్ల రామకృష్ణ శాస్త్రి, కీ.శే. శ్రీమతి అన్నపూర్ణాంబ గార్ల గారాల పట్టి

శ్రీమతి నిర్మల పద్మావతి హృదయ నేత్రుడవు


ప్రవంతికి ప్రవంతి ప్రవాహము వలే పద్య పఠనము నేర్పిన నాన్నవు
శ్రీ రామ చైతన్యలో చైతన్యం నింపిన దశరథుడవు
తెలుగు అనే మాగాణిలో గంగ ధారతో తెలుగు కుసుమాలను
పండించి ఇంటిపేరు సార్థకం చేసుకొంటివి.
ఉపాధ్యాయ వృత్తిలో దివి: 17వ ఫిబ్రవరి, 1993 నాడు
జి.ప.ఉ. పాఠశాల వెల్దుర్తి యందు తెలుగు పండితునిగా వెలిగితివి
మాచవరం వారు మాస్టారును మరువమనిరి
రాజీపల్లిలో రాజీ లేని బోధనతో విరాజిల్లితివి
గాంధారిపల్లిలో పిల్లల గాఢాభిమానాలు పొందితివి
కన్నతల్లిని, కన్న ఊరును మరువకూడదనే చందనగా
చందాయిపేటకు (స్వగ్రామము) పదోన్నతి పై పయనమైతివి
మెదక్ జిల్లా విద్యాశిక్షణ సంస్థలో ఛాత్రోపాధ్యాయులకు
తెలుగు బోధనా పద్ధతులు బోధించితివి
తెలుగులోని మాధుర్యాన్ని పంచితివి.

మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో తెలుగు రిసోర్స్ పర్సన్‌గా
వ్యవహరించి సుపరిమళాలు వెదజల్లిన పండితుడవు.
మెదక్ జిల్లా బాలసాహిత్య ముఖ్య సంపాదకులుగా భళారే! అని పించుకుంటివి
నేడు వ్యాకరణం అంటే వ్యాఘ్రంగా భావించే వారికి మీ వ్యాకరణ గేయాలతో
ఓలలాడించి, లాలించి వ్యాకరణం పై ఉన్న భయాన్ని పారదోలిన పండితుడవు.
ఉపాధ్యాయ రత్న బిరుదాంకితుడివి.
గిడుగు రామమూర్తి విశిష్ట పురస్కార గ్రహీతవు.
ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన గ్రహీతవు.
దివి: 30 ఏప్రిల్, 2019 (మంగళవారము) నాడు జి.ప.ఉ. పాఠశాల
కూచన్‌పల్లి యందు పదవి విరమణ పొందితివి
ఉద్యోగ విరమణ అనంతరం ఆధ్యాత్మిక వికాసంలో,
ఉల్లాసంగా, ఉత్సాహంగా, ప్రశాంత జీవన విధానంలో
పరిపూర్ణం కావాలని మా ఆకాంక్ష...
మా నందు హృదయ పూర్వక శుభాకాంక్షలు...

పాఠశాల వారిచే పదవీ విరమణ సన్మానము



స్టేట్ వారిచేత పదవీ విరమణ సన్మానము



కె.విశ్వనాథ్ వారిచే విశిష్ట పురస్కార సన్మానము



ఉగాది పురస్కారము



కవి వివరాలు

పేరు : గంగాధరభట్ల వేంకటేశ్వర శర్మ

కలం పేరు : "వేదశ్రీ", "స్నేహశీలి", "గంగాధరభట్ల"

జనని : శ్రీమతి కీ॥శే॥ అన్నపూర్ణాంబ

జనకులు : శ్రీ కీ॥శే॥ రామకృష్ణ శాస్త్రి

వృత్తి : విశ్రాంత ప్రథమశ్రేణి తెలుగు పండితులు

ప్రవృత్తి : సాహిత్యం - సంగీతం - నటన- పాటలుపాడడం- నేర్పించడం

ఇతర రచనలు : హాస్యగేయాలు - లలిత గేయ సంపుటి- సైంటిఫిక్ జాతక సాధనం జ్యోతిష్య వ్యాసాలు **DTP**